# " మీ పాపములు క్షమించబడెను"
(Mee Papamulu Kshaminchabadenu)

ఎంత చక్కటి మాటలివి ! పాపములను క్షమించుటకు అధికారముగల ఏకైక దేవుడు యేసుక్రీస్తు ద్వారా పలుకబడిన మాటలివి.

ఎవరిని చూచి ఈ మాటలు పలికెను ? నిన్ను వలె, నా వలె నున్న పాపులను చూచి ఈ మాటలను పలికెను. మనుష్యుడు అయితే తన పొరుగువారిని చూస్తూ, క్రిందివాటిని గమనించుచున్నాడు అయినను యేసుక్రీస్తు మనుష్యుని ఎంతో ప్రేమించుచున్నాడు.

అదే సువార్త యొక్క సౌందర్యము ! దేవుడు పాపులను ప్రేమించుచున్నాడు. బైబిల్ ఇలా సెలవిస్తున్నది - " అందరును పాపము చేసి, దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు." రోమా 3 : 23.

అది చెడువార్త. అయినను ఒక మంచివార్త (శుభవార్త) ఉన్నది. " అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిచేయుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను." రోమా 5 : 8 చూశారా ! మనమింకను నరకమునకు ఆశించునట్లు పాపులుగా జీవించుచున్నను, దేవుడు మనలను ప్రేమించుచున్నాడు. ఆయన మనలను ఎంతో ప్రేమించెను గనుక తన కుమారుని (యేసుని) మన నిమిత్తము భయంకరమైన సిలువ మీద తన రక్తమును చిందించి, మన కొరకు చనిపోవుటకు లోకమునకు పంపెను. ఆయన నిర్దోష రక్తముద్వారా, ఆయన మరణము ద్వారా మన పాపములను క్షమించును, ఒకదినమున ఆయనతో నిత్యజీవమును పరలోకమునందు గడుపగలము.

ఈ పాపక్షమాపణ, నిత్యజీవము పొందుకొనుటకు మనమొక కార్యమును చేయవలెను. అది క్రమముగా మందిరమునకు పోవుట మాత్రమే కాదు, సన్మార్గజీవితము గడుపుట మాత్రమే కాదు. జీవితములను పవిత్రపరచుకొనుట కాదు గాని బైబిల్ చెప్పే సులభమైన మార్గము - నీవు యేసుక్రీస్తును నమ్మినయెడల రక్షణ పొందెదరు. అపొ.కా 16 : 31. నరకము నుండి తప్పించబడవలెనను మన ఆశ.

ఇదిగో చూడండి. యేసుక్రీస్తు నీ కొరకు సమస్తము నెరవేర్చెను. ఆయన యందు విశ్వాసముంచుము అంతే చాలు. యేసుక్రీస్తు ప్రభువు సెలవిస్తున్నాడు - నీ పాపములు క్షమించబడెను. ఉన్నరీతిగా యేసునొద్దకు వచ్చిన చాలు, ఆయనను నమ్మితే మాత్రము చాలు. పాపమో, విరిగిన హృదయమో, ఒంటరితనమో, దు:ఖమో ఏదైనా సరే !

యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుము. చాలును !

యేసుక్రీస్తు ఆఖరిగా చెప్పిన మాటలేమనగా - " నీ విశ్వాసమే నిన్ను రక్షించెను. సమాధానముతో పొమ్ము !

దేవుని యందు సమాధానము కలదు. ఎంత చక్కటి ఆశ్చర్యకరుడైన దేవుని మనము కలిగియున్నాము. మన పాపము ఏపాటిదైనా సరే మనము యేసుక్రీస్తు నందు విశ్వాసముంచితే చాలు !
మనము కూడా సమాధానముతో పోగలము.

యేసునందు విశ్వాసముంచుచున్నావా ?